విశ్వభారతి ఆంగ్లమాధ్యమ పాఠశాల - గుడివాడ

## RAPID FIRE ROUND TEST

తరగతి : 10వ సమయము : 1.30 గం॥

విషయం : తెలుగు **WORK SHEET - 1** మార్కులు : 30

---

**1. ఈ క్రింది పదములనుపయోగించి అర్థవంతములైన సొంతవాక్యాలను రాయండి. 4×1 = 4**

1) ఆశీర్వాదము 2) చమత్కారం 3) రుగ్మత 4) భగీరథ ప్రయత్నము

**2. ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు వాక్యరూపంలో జవాబు రాయండి. 5×1= 5**

ప్రతి మనిషి స్వేచ్ఛ కోరుకుంటాడు. అది పుట్టుకతో వచ్చే సహజగుణం. చైతన్యం మౌళిక స్వభావమే స్వేచ్ఛ. అందులోంచే జ్ఞానం పురివిప్పుకొంటుంది. అందువల్లే సత్యం, జ్ఞానం, అనంతం అయిన చైతన్యం విశ్వమంతట వ్యాపించి ఉంది. చైతన్యం, స్వేచ్ఛ అనేవి ఒకే నాణానికి బొమ్మ బొరుసు వంటివి. వాటిలో ఏ ఒక్కటి లేకపోయినా నాణెం చెల్లదు. అట్లే స్వేచ్ఛ, చైతన్యాల్లో ఏది తగ్గినా చేపట్టిన పని అసంపూర్ణమై వృధా అవుతుంది. వయసుతోపాటు వచ్చే జ్ఞానం వల్ల మనిషి మరింత ముందుకు పోతూ ఉంటాడు.

ప్రశ్న అనేది చక్కని పంట అందించే విత్తనం వంటిది.ఉ ఒక్క బీజం ఎన్నో ఫలాలను ఇచ్చి అనేకుల ఆకలి తీర్చినట్లే ఒకే ఒక్క ప్రశ్న అపారమైన జ్ఞాన తృష్ణకు అంకురార్పణ చేస్తుంది. దాని ఫలితంగా ఎన్నెన్నో నూతనావిష్కరణలు పురుడు పోసుకుంటాయి. ప్రాకృతిక ధర్మానుసారంగా లభించే స్వేచ్ఛలోంచి సాధికారిక జీవనం మొదలవుతుంది. పంచభూతాల్లో ఒకటైన నీరు ప్రాథమికంగా ద్రవరూపమై ఉంటుంది. కొన్ని ప్రతికూల పరిస్థితుల వలన అది మంచుగడ్డగా మారుతుంది.

హిమాలయ శిఖరాగ్ర భాగం పైన ఉండే మంచుగడ్డలు జీవుల దాహార్తిని తీర్చలేవు. అందువలనే హిమాలయం ఘనస్థితి నుండి ద్రవంలోకి మారడానికి ఆరాటపడుతుంది. మానవుడు నిజమైన ఆనందాన్ని పొందడానికి ఏకైక మార్గం ఆధ్యాత్మికతను సమీపించడమే.

**ప్రశ్నలు :**

1) సాధికారిక జీవనం ఎందులో నుంచి మొదలవుతుంది?

2) నీరు ప్రతికూల పరిస్థితుల వలన ఎలా మారుతుంది?

3) ప్రశ్న అనేది ఎటువంటిది?

4) చేపట్టిన పని పరిపూర్ణంగా సిద్ధించాలంటే ఏవి తగ్గకుండా చూసుకోవాలి?

5) పై గద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**3. క్రింది రామాయణంలోని వాక్యాలను చదవండి. కథానుగుణంగా ఆ వాక్యాలు ఏ కాండలకు చెందినవో గుర్తించి, ఆయా కాండల పేర్లను వ్రాయండి. 5×1= 5**

అ) హనుమంతుడు నూరు యోజనాలు ప్రయాణించి లంకకు చేరినా అణుమాత్రమైనా అలసిపోలేదు.

ఆ) దక్షిణ దిక్కుకు అంగదుని నాయకత్వంలో హనుమ జాంబవంతులను సుగ్రీవుడు పంపించాడు.

ఇ) రావణ కుమారుడైన అతికాయుడు లక్ష్మణుని బ్రహ్మాస్త్రమునకు బలైనాడు.

ఈ) శ్రీరాముని అనుమతితో శబరి తన దేహాన్ని అగ్నికి ఆహుతి చేసుకొని, అగ్ని కాంతితో ఊర్ధ్వలోకాలకు వెళ్ళింది.

ఉ) మునీశ్వరుల ఆశీస్సులు తీసుకొని సీతారామ లక్ష్మణులు దండకారణ్యంలోకి ప్రవేశించారు.

**4. క్రింది కవుల గురించి వ్రాయండి. 2×2= 4**

1) విద్వాన్ విశ్వం 2) ఎఱ్ఱన

**5. క్రింది ప్రక్రియలను వ్రాయండి.** **2×2= 4**

3) కావ్యప్రక్రియ 4) వచన కవిత

**6. క్రింది రెండు ప్రశ్నలను వ్రాయండి.** **2×4= 8**

5) లంకాదహనము గురించి వ్రాయండి.

6) భరతుడు చేసిన పాదుకాపట్టాభిషేక వృత్తాంతాన్ని వ్రాయండి.

**గమనిక :**

1) సొంతవాక్యాలు పూర్తివాక్యం వ్రాయాలి.

2) అపరిచిత గద్యం పూర్తి వాక్యంలో వ్రాయాలి.

3) ప్రక్రియలు అంశాల వారీగా వ్రాయాలి.

4) ప్రశ్నల జవాబులు 5 పేరాలుగా వ్రాయాలి.

5) ప్రతి పేజీలో మీ పేరు వ్రాయాలి.